క్లుప్తంగా

బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వండి



బోధన్‌టౌన్(బోధన్): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నేరుగా ప్రజలకు చేరాలంటే రాష్ట్రంలో ఒక్కసారి బీజేపీకి అవకాశం ఇవ్వాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి ప్రజలను కోరారు. పట్టణంలోని రాకాసీపేటలో ఆదివారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ, ప్రచారం నిర్వహించారు. పదేళ్లలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదని, అవినీతి అక్రమాలకు పాల్పడి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఆరోపించారు. నాయకులు వడ్డీ మోహన్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి సుధాకర్ చారీ, బాలరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇంటింటికీ కాంగ్రెస్ ప్రచారం



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని అంబేడ్కర్ కాలనీలో ఆదివారం కాంగ్రెస్ నాయకులు 'ఇంటింటికీ కాంగ్రెస్' ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మాశరత్‌రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ అమలు చేయనున్న ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల సంక్షేమం కోసమే అని, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. నాయకులు పాషా, కౌన్సిలర్‌లు శ్రీకాంత్‌గౌడ్, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు నవీన్, నాయకులు దాము, ప్రమోద్, సాయి కృష్ణ, రిజ్వాన్ పాల్గొన్నారు.

ప్రత్యక్ష రాజకీయాల్లోకి మహేందర్‌రెడ్డి



ఆర్మూర్‌టౌన్: బాల్కొండ మాజీ ఎమ్మెల్యే గడ్డం మధుసూధన్‌రెడ్డి కుమారుడు, న్యాయవాది గడ్డం మహేందర్‌రెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లోకి రానున్నట్లు ప్రకటించారు. ఆర్మూర్‌లోని తన నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తండ్రి స్ఫూర్తితో, అనుచరుల కోరిక మేరకు ప్రజలకు తనవంతు సేవ చేయాలన్న ఆశయంతో క్రియాశీల రాజకీయాల్లోకి వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. నాన్న స్ఫూర్తితోనే సేవా కార్యక్రమాలు ఇప్పటికీ తాను చేస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణను త్వరలో వెల్లడిస్తామన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



పెర్కిట్(ఆర్మూర్): మాక్లూర్ మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు, ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు రాజాగౌడ్, చిగుర్ల మల్లేష్, ఆదిశ్రీను, పలువురు నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో వారికి ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీపీలు పస్క నర్సయ్య, మాస్త ప్రభాకర్, వాకిడి సంతోష్ రెడ్డి, సర్పంచ్ ఇందూర్ సాయన్న, పూజ నరేందర్, ఆలూర్ శ్రీనివాస్‌రెడ్డి, మచ్చర్ల సాగర్, సత్యనారాయణ, అప్పాల ఆనంద్ రెడ్డి, అంకాపూర్ దేవేందర్, జన్నెపల్లి రంజిత్, రింగుల భూషణ్ పాల్గొన్నారు.



ఉప్లూర్‌లో హోమం నిర్వహిస్తున్న భక్తులు



గోవూర్ గ్రామంలో..



పెర్కిట్‌లో..



నవీపేటలో..



వేల్పూర్ మండలం లక్కోరాలో..

వైభవంగా శరన్నవరాత్రులు

సాక్షి నెట్‌వర్క్: దేవి శరన్నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. ఎనిమిదో రోజైన ఆదివారం అమ్మవారి మండపాల్లో ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు, హోమం కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. సుర్బిర్యాల్‌లో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి సతీమణి రజితారెడ్డి పాల్గొన్నారు. ఎడపల్లి మండలం జైతపూర్‌లో బీజేపీ నాయకుడు మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్మూర్ పట్టణంలోని లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో నిర్వహించిన నవరాత్రి ఉత్సవాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినిత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాలక్ష్మి కాలనీలో పవర్‌యూత్ ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకం చేశారు. చిన్నారుల నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. బోధన్ పట్టణంలోని శ్రీచక్రేశ్వర ఆలయంలో ఏర్పాటు చేసిన శ్రీ సార్వజనిక్ దుర్గాదేవి వద్ద నవరాత్రి వేడుకలు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా కొనసాగుతున్నాయి. ఆలయ ప్రధాన అర్చకుడు గణేశ్‌మహరాజ్ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన చేశారు.



ఆర్మూర్‌లో పూజలు చేస్తున్న భక్తులు



సుర్బిర్యాల్‌లో అన్నదానం చేస్తున్న ఆర్మూర్ ఎమ్మెల్యే సతీమణి రజితారెడ్డి



బోధన్‌లో సామూహిక కుంకుమార్చన

ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు





ఆర్మూర్‌లో బతుకమ్మ వేడుకల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పండిత్ వినీత.. బతుకమ్మ ఆడుతున్న మహిళలు

ఆర్మూర్‌టౌన్/మోర్తాడ్/బోధన్‌టౌన్: ర్మూర్, బోధన్ పట్టణాల్లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలు కాలనీల్లో మహిళలు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చారు. సాయంత్రం బతుకమ్మలను ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసి, మహిళలు, యువతులు బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేశారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకువెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. మోర్తాడ్‌లోని కళాకారుడు మోత్కు రాము సుద్ద ముక్కపై బతుకమ్మ బొమ్మను చిత్రీకరించి అందరిని అబ్బురపరిచాడు. రాము ప్రతిభను స్థానికులు అభినందించారు.



బోధన్‌లోని శక్కర్‌నగర్ కాలనీలో..



బోధన్‌లో బతుకమ్మలతో చిన్నారులు



సుద్దముక్కపై బతుకమ్మ

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



వేల్పూర్/కమ్మర్‌పల్లి: బాల్కొండ నియోజకవర్గంలోని కమ్మర్‌పల్లి మండలం కోనాపూర్ గ్రామానికి చెందిన సుమారు 40 మంది యువకులు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి సమక్షంలో ఆదివారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వేల్పూర్‌లో మంత్రి వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గున్‌వీర్‌రెడ్డి, చిన్నారెడ్డి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

జీపీ సిబ్బందికి దుస్తుల పంపిణీ



కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండలం హాసాకొత్తూర్‌లో గ్రామపంచాయతీ కార్మికులకు దసరా పండగ కానుకగా ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, కార్యదర్శి నర్సయ్య ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. కారోబార్ వెంకటరమణ, వార్డు సభ్యులు కుందేటి శ్రీను, నాయకులు మండపల్లి మహేందర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

నేడు శివాలయంలో ప్రత్యేక పూజలు

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టపై ఉన్న శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఆలయ పరిసర ప్రాంతాల్లో ఊరేగిస్తామన్నారు.

తండాల్లో ఆలయాల నిర్మాణానికి నిధులు

రుద్రూర్: బాన్సువాడ నియోజకవర్గంలోని ప్రతి తండాలో జగదాంబమాత–సేవాలాల్ మహరాజ్ ఆలయాల నిర్మాణానికి నిధులు మంజూరు చేశానని స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పొతంగల్ మండలం జల్లాపల్లి అబాదిలో నూతనంగా నిర్మించిన జగదాంబమాత–సేవాలాల్ మహరాజ్ ఆలయాల్లో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఆవిర్భావం తరువాత తండాల అభివృద్ధికి పుష్కలంగా నిధులు వస్తున్నాయన్నారు. నియోజకవర్గంలో 36 తండాలను గ్రామపంచాయతీలుగా మార్చినట్టు పేర్కొన్నారు. బంజారాల పిల్లల విద్యకోసం నస్రుల్లాబాద్‌లో ఎస్టీ బాలుర రెసిడెన్షియల్, కోనాపూర్–హన్మాజీపేట వద్ద గిరిజన బాలికల గురుకుల పాఠశాల మంజూరు చేశామని తెలిపారు. కార్యక్రమంలో పౌరాదేవి పీఠాధిపతి బాబుసింగ్ మహరాజ్, జెడ్పీటీసీ శంకర్ పటేల్, సర్పంచ్ వివేక్, జెడ్పీ కో–ఆప్షన్ సభ్యుడు సిరాజుద్దీన్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఎజాజ్‌ఖాన్, మండల ప్రజాప్రతినిధులు, బంజారా సేవాసంఘం నాయకులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న స్పీకర్ పోచారం

బీజేపీ నాయకుల సంబురాలు

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిగా పైడి రాకేశ్‌రెడ్డికి టికెట్ ఖరారు కావడంతో బీజేపీ నాయకులు ఆదివారం సంబరాలు చేసుకున్నారు. ఆర్మూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బీజేపీ నాయకులు, కార్యకర్తలు పటాకులు కాల్చి స్వీట్లు పంచారు. అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా రాకేశ్‌రెడ్డి పార్టీ అధిష్టానానికి, ఎంపీ అర్వింద్, పల్లె గంగారెడ్డి, నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విజయదశమి రోజున టికెట్ రావడం విజయానికి సూచిక అని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి జీవీ నర్సింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు ద్యాగ ఉదయ్, ఆర్మూర్ అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీ నాయకులు, కార్యకర్తలతో పైడి రాకేశ్‌రెడ్డి

యువత సేవామార్గంలో నడవాలి



పాటలు పాడుతున్న యువతీయువకులు

బోధన్‌టౌన్(బోధన్): యువత సేవామార్గాన్ని అలవర్చుకోవాలని పాస్టర్ సుధాకర్ అన్నారు. పట్టణంలోని ఆచన్‌పల్లిలోగల సీఎస్ఐ చర్చిలో ఆదివారం యూత్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడుచుకొని మంచి పేరును సంపాదించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో చర్చి పాస్టర్ ప్రభాకర్, ప్రతినిధులు జ్యోతిరాజ్, పుష్పరాజ్, సుదీప్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు కొమురంభీం





మోర్తాడ్‌లో కొమురంభీం చిత్రపటం వద్ద నివాళ్లు అర్పిస్తున్న దళిత సంఘ నాయకులు.. మాణిక్‌బండార్‌లో..

మోర్తాడ్: తెలంగాణ ఉద్యమకారుడు, స్వాతంత్ర సమరయోధుడు కొమురంభీం అందరికీ ఆదర్శప్రాయుడని పలువురు వక్తలు పేర్కొన్నారు. మోర్తాడ్‌లో దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కొమురంభీం జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా వారు కొమురంభీం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన పోరాటాలను కొనియాడారు. నాయకులు రాజారాం, ఉమేష్, రాజన్న, గంగాధర్ పాల్గొన్నారు.

మాక్లూర్ మండలంలో..

మాక్లూర్: మండలంలోని మాణిక్‌బండార్ గ్రామంలో ఆదివారం కోమరంభీం జయంతిని నాయక్‌పోడ్ సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు గ్రామంలోని కొమురంభీం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు ఆకుల రవి, సుంకరి సాయిలు, గంగాధర్, రమేష్, లక్ష్మన్, సాయిలు, సుంకరి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుడికి పరామర్శ



మాక్లూర్: అనారోగ్యం బారినపడి ఆస్పత్రిలో చికిత్స పొందిన మాజీ జెడ్పీటీసీ లత భర్త పీర్‌సింగ్‌ను టీఆర్‌ఎస్ నాయకుడు దాదన్నగారి విఠల్‌రావు, మాజీ జెడ్పీటీసీ గోపాల్ నగేశ్ ఆదివారం కల్లెడిలో పరామర్శించారు. పీర్‌సింగ్ ఆరోగ్యపరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారివెంట హబీబ్, మారుతి, ఫయాజ్‌ఖాన్, కృష్ణ తదితరులున్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	టైగర్ నాగేశ్వరరావు(తెలుగు) - 9.40. భగవంత్‌కేసరి(తెలుగు) - 4.10 లియో(తెలుగు) - 10.30
స్క్రీన్-2 –	లియో(తెలుగు) - 11.15. 2.40. 6.05. 9.30
స్క్రీన్-3 –	భగవంత్ కేసరి (తెలుగు) - 11.55. 3.20. 6.45. 10.10
స్క్రీన్-4 –	టైగర్ నాగేశ్వరరావు (తెలుగు)-11.15. 2.50. 6.25. 10.00

అమరుల త్యాగాలు తలుచుకుంటూ..

- డిచ్‌పల్లి నుంచి నిజామాబాద్ వరకు పోలీసుల బైక్ ర్యాలీ



డిచ్‌పల్లి: సమాజంలో శాంతి స్థాపనకు అసాంఘిక శక్తులతో జరిపిన పోరులో అసువులు బాసిన పోలీస్ అమరుల త్యాగాలు మరవలేమని అదనపు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి.గిరిరాజు అన్నారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ దినోత్సవంను పురస్కరించుకుని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. డిచ్‌పల్లి పీఎస్ నుంచి నిజామాబాద్ వరకు నిర్వహించిన ర్యాలీని మొదట అదనపు డీసీపీ గిరిరాజు జెండా ఊపి ప్రారంభించారు. పోలీస్ అమరవీరులను తలుచుకుంటూ వారందించిన స్ఫూర్తితో శాంతిభద్రతల పరిరక్షణకు ముందుకు సాగుతున్నామని తెలిపారు. బైక్ ర్యాలీలో ఏసీపీలు ఎం.కిరణ్ కుమార్, కేఎం.కిరణ్ కుమార్, సీఐలు కె.కృష్ణ, బి.నరహరి, ఎస్.సతీశ్ కుమార్, వి.వెంకట్ నారాయణ, జి.శ్రీనివాస్‌రాజ్, చందర్ రాథోడ్, సీటీసీ శివరామ్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ అప్పల్ నాయుడు, డిచ్‌పల్లి ఎస్సై మహేశ్, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణ సంఘం కార్యవర్గం ఎన్నిక



బోధన్‌టౌన్(బోధన్): తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మనుమయ (కమ్మరి, వడ్రంగి) సంఘం బోధన్ నియోజక వర్గ అధ్యక్షుడిగా వడ్ల సతీశ్‌చారి నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శిగా పంచాల్ చందుచారి, కోశాధికారిగా పంచాల్ సాయినాథ్‌చారి, మండల అధ్యక్షులుగా వడ్ల బాలయ్యచారి నియమితులయ్యారు. వారికి పట్టణంలోని విశ్వబ్రాహ్మణ సంఘం భవనంలో ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు సుంకోజు కృష్ణమాచారి, ప్రధాన కార్యదర్శి రమేశ్‌చారి నియామకపత్రాలను అందజేశారు. తనపై నమ్మకంతో నియోజకవర్గ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా బాధ్యులకు సతీశ్‌చారి కృతజ్ఞతలు తెలిపారు.